# గెలుపు దిశగా హరిప్రియ



5 లో..

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శనివారం 18, నవంబర్ 2023




# పోటెత్తిన జనం

- 70 ఏళ్లపాలనలో కాంగ్రెస్ ఏం చేసింది అంటూ కేసిఆర్ దుష్ప్రచారం.
- నువ్వు చదువుకునే పాఠశాల, నువ్వు పరిపాలించే తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.
- తుఫానుల ఉధృతంగా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ.
- కెసిఆర్ గుండెల్లో గుబులు మొదలైంది.
- బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తాం.
- ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ.



2 లో..

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ స్ట్రీట్ మీటింగ్ టిడిపి అంబేద్కర్ సెంటర్లో నలుమూలన వేలాది సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉదయం 10 గంటలకే ఆ ప్రాంతానికి చేరుకొని ఆయన రాకకోసం మండుటెండలో సైతం లెక్కచేయకుండా ఆయన ప్రసంగం కోసం ఎదురు చూస్తూ ఉన్నటువంటి కార్యక్రమానికి విచ్చేసిన రాహుల్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో కన్వీనర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.





# పాత మిత్రులు మళ్లీ ఒకటయ్యారు

- ఇక విజయం నల్లేరు పై నడికేనా!
- రాజకీయ చక్రం తిప్పిన జలగం ప్రసాద్‌బాబు...



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 2014లో టిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జలగం వెంకటరావు విజయానికి ముఖ్యపాత్ర పోషించిన ఊకంటి గోపాలరావు 2018 సార్వత్రిక ఎన్నికలు వచ్చేసరికి ఇద్దరి మధ్య కొంచెం దూరం పెరగటంతో ఊకంటి గోపాలరావు పొంగులేటి శిబిరంలో ఉంటూ 2018 సార్వత్రిక ఎన్నికలలో వనమా వెంకటేశ్వరరావుకు మద్దతు తెలిపారు.

మిగతా 3 లో....

## కార్మికుల శ్రేయస్సే బిఆర్ఎస్ లక్ష్యం

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా



4 లో..

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వరరావు సింగరేణి కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటును అభ్యర్ధించారు. శుక్రవారం జీకే ఓసిపి, పీవీకే–5గని , ఏరియా వర్క్‌షాప్ గేట్ బయట టిబిజికెఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగులో వనమా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మీద వున్న ప్రేమ, గౌరవంతో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద వున్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు సింగరేణిలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఇక తాను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కేజీఎం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చిన ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం వున్నాయన్నారు.



## మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- ప్రజా ఆశీర్వాదమే కొండంత బలం
- కాంగ్రెస్ హామీలు నీటిమూటలే
- మ్యానిఫెస్టోను నూటికి నూరుశాతం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే...
- మరింత అభివృద్ది దిశగా ప్రణాలికలకు సిద్ధం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ విప్ రేగాకాంతారావు శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాయపాడు గ్రామంలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.



2 లో..

# పోటెత్తిన జనం ..రాహుల్ గాంధీ స్ట్రీట్ మీటింగ్



ఈ సభను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ మండు టెండని సైతం లెక్కచేయకుండా నా రాక కోసం ఇప్పటివరకు వేచి ఉన్న కాంగ్రెస్ పార్టీనా సోదరీ సోదరీమణులకు కార్యకర్తలకు నాయకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ పినపాక నియోజకవర్గంలో సిపిఐ, టీజేఎస్ బలపరుస్తూ, టిడిపి మద్దతు తెలిపినకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లకి హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతోని గెలిపించే బాధ్యత మీదేనని రాహుల్ అన్నారు.

**– కెసిఆర్ అబద్ధపు మాటలు మానుకో కాంగ్రెస్ ఏమిచ్చింది అంటావా బి–కేర్ఫుల్.**

ఈ దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చింది అంటూ బూటకపు ప్రసంగాలు చేస్తున్న కెసిఆర్ కి ఆయన సవాల్ విసిరుతూ నువ్వు చదువుకున్న పాఠశాల నువ్వు పరిపాలన చేస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మ కాదా అంటూ కేసిఆర్ పై మండిపడ్డ ఏఐసీసీ అగ్రనేత మాయమాటలు చెప్పి తెలంగాణ తీసుకున్న నీవు మమ్మల్ని విమర్శించే అర్హత స్థాయి నీకు లేదు ప్రజలను మోసం చేసి ప్రభుత్వ సొమ్మును దోసుకుంది నువ్వు కదా అంటూ ఎద్దేవా చేశారు. కెసిఆర్ లాంటి దోపిడీ పనులు కావాలా ప్రజాపాలన కావాలా అంటున్న రాహుల్. తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకుని ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్ దగ్గర కమిషన్ను తీసుకొని కోట్ల రూపాయలు దోచుకుంటూ నిర్మాణం చేపట్టిన కాలేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులు కుంగిపోతుంటే కళ్ళు మూసుకుని పరిపాలన చేస్తూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు భారం మోపింది టిఆర్ఎస్ ప్రభుత్వం నువ్వు కదా. నీఅవినీతి బట్టబయలు చేస్తాం నీ దోపిడీ సొమ్మును రికవరీ చేసి పేదవాడి అకౌంట్లో వేపిస్తాం. తెలంగాణ రాష్ట్రం రాష్ట్రం కోసం 1200 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే మనసు చెల్లించి రాష్ట్రం బాగుపడుతుందని మనసున్న మారాజుల అమ్మ సోనియా తెలంగాణ బిల్లు ప్రవేశపెడితే ప్రజలకు మెరుగైన పాలన చేయకుండా నీ కుటుంబ పాలన రాజకీయం చేసుకుంటూ దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన నీ పాలనకు చివర గీతం పాడుతూ భూస్థాపితం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేసిన ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ



నెరవేరుస్తామని మీ ప్రభుత్వం లాగా మాటలు చెప్పి గారెలు చేసే వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ కాదని ఆయన మరోసారి గుర్తు చేశారు. బిఆర్ఎస్, బిజెపి ఎంఐఎం అన్నదమ్ముల దోబూచులాడుతున్నారు ప్రజలు గమనించాలి. ఈ దేశాన్ని రాష్ట్రాన్ని అధోగతి పలు చేయడానికి బిజెపి,బి ఆర్ ఎస్, ఎంఐఎం లోపాయకారికంగా ఒప్పందాలు కుదుర్చుకొని కేంద్రంలో కేసీఆర్ మీటింగ్ పార్టీకి మద్దతు ఇస్తానని, రాష్ట్రంలో కెసిఆర్ కి బిజెపి ఎంఐఎం మద్దతులో తిరిగి రాష్ట్రంలో అధికారం కోసం నేర్చుకున్నారని రాష్ట్రాలకు సుపరిపాలన కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని కానీ వాళ్ళ మాయమాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కారు గ్యారెంటీల పథకాలను ప్రతి గడపగడపకు వివరించాలని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం ఆయా పథకాలు అమలు చేస్తారని, అమలు చేయించే బాధ్యత మేము తీసుకుంటామని ఎవరు అధైర్య పడవద్దని ఈ రాష్ట్రంలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ సిపిఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య, బట్ట విజయ్ గాంధీ, పోలేబోయిన శ్రీవాణి, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు,

# మళ్లీ వచ్చేది బీఆరెస్ ప్రభుత్వమే...



ప్రభుత్వవిప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 14 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలి అని పిలుపు నిచ్చారు.గడ గడపకు మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదేనన్నారు. కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అని, మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్ పార్టీది మాత్రమే అన్నారు. చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్‌కు వంద ఉంటే.. చెప్పుకోవడానికి కాంగ్రెస్‌కు ఏమి లేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగునీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతుల సర్వతోముఖాభివృద్ధి, మహిళాభ్యున్నతి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి. ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ అభివృద్ధి పరుగులు ఆగకుండా ఉండాలంటే.. అందరూ ఆశించిన బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలంటే ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీలు నీటిమూటలేనని, వారికి మాటలు తప్ప చేతలు తెలియవని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. ఇప్పటికే రైతుబీమా తరహాలో బీమా సౌకర్యం కల్పిస్తుండగా ఇక నుంచి తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షల బీమా అందిస్తానని ప్రకటించారన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్యలక్ష్మి కింద రూ.3వేలు, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం, రైతుబంధు రూ.16వేలు, ఆసరా పెన్షన్లు పెంపు వంటి వినూత్న పథకాలు ప్రకటించారని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ అమలుచేసే సత్తా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కే ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వారి పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదంటూ ప్రశ్నించారు. ఇప్పటికే కర్నాటకలో విద్యుత్ సరఫరా లేక రైతులు రోడ్డెక్కుతున్నారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారంటూ ఆరోపించారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ నాయకులు కోలేటి భవాని శంకర్ సంజీవరెడ్డి ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, బారాస అధ్యక్ష కార్యదర్శులు పాయం నరసింహారావు, షేక్ బాబా, ఉపాధ్యక్షులు



కొమరం వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ గొగ్గెల రామయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు సయ్యద్ హఫీజ్, ఈసం సాంబశివరావు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, సర్పంచులు శంకర్‌బాబు, వెంకటనారాయణ, నరసింహారావు, వజ్జా నరసింహారావు, ప్రేమకళ, మర్కోడు ఉప సర్పంచ్ కుర్ర కమల, ఆత్మ కమిటీ జిల్లా నాయకులు గొగ్గెల లక్ష్మయ్య, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఆదాం, పినపాక నియోజకవర్గ యువజన విభాగ కార్యదర్శి సయ్యద్ ఆరీఫ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, ఆళ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కసనబోయిన నరేష్, నాయకులు కిషోర్ బాబు, భద్రం, కల్తీ నాగేష్, ఖయ్యూం, ప్రవీణ్, గొగ్గల లక్ష్మయ్య, మధు, నాగం, సయ్యద్‌ఖాలీద్, కొంపెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జలగం గెలుపునకు విస్తృతంగా ప్రచారం చేస్తున్న జడ్పిటిసి దంపతులు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జలగం వెంకట్రావుకు మద్దతుగా లక్ష్మీదేవిపల్లి జడ్పిటిసి దంపతులు మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతూ జలగం గెలుపునకు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం ప్రశాంతినగర్ లోని ఎఫ్సిఐ గోడౌన్ లో హమాలీలతో సమావేశమై జలగం వెంకట్రావును అత్యధిక ముట్ట మెజారిటీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం ఉయ్యాల బడవ రేగళ్ల పరిసర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రశాంతినగర్ ఎంపీటీసీ శిరీష, అశోక్ నగర్ సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ శేఖర్, క్రాతికార్ సురేష్, రాంబాబు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వనమా, ఎడవల్లి నాయకత్వంలో పార్టీలో చేరికలు



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –**

కొత్తగూడెం నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మౌలా సాహెబ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సంగు యాలాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి చప్పిడి చిట్టిబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల అనిల్, 250 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి వనమా వెంకటేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం వనమా గెలుపు కోసం అర్నిస్టులుగా కృషి చేస్తామని మౌలా సాహెబ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం తులసిరెడ్డి, సుజాతనగర్ మండల రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పెద్దమల్ల నరేంద్ర కుమార్, %దీ=ా% పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్, లింగం సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..







**- సంక్షేమ పథకాలే విజయానికి నాంది.**

**- ఎన్నికల ప్రచారంలో మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - నియోజకవర్గంలోని ఏజెన్సీ గ్రామాలన్నీ అభివృద్ధి చేశానని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని అశ్వరావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మెచ్చా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఊటుపల్లి, భీమునిగూడెం, పెద్దిరెడ్డిగూడెం, గుంపెన, నర్సాపురం, పెంట్లం పంచాయితీ గ్రామాలను చుట్టేస్తూ తన గెలుపు కోసం ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. తోలుతాయన జానకిపురం గ్రామ శివారులో ఉన్న సత్యమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో మహిళలు, ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మెచ్చా పై పూలు జల్లుతూ డప్పుల వాయిద్యాలు, గిరిజన నృత్యాలు మధ్య గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా మెచ్చా - మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హమాలీలు ధాన్యం కాటా వేస్తున్న ప్రదేశానికి వెళ్లి హమాలీల సమస్యలు తెలుసుకొని, ధాన్యపు కాటా వేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభల్లో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాల అమలను చూసి ప్రజలందరూ చూపు బిఆర్ఎస్ పార్టీపైనే ఉందని, 3వసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేయాలని, కంటి ముందు అభివృద్ధి జరిగిందని ఇంటి ముందు అభ్యర్థి వచ్చి ఓటు అభ్యర్థిస్తున్నారన్నారు. తనను మళ్ళీ గెలిపిస్తే ప్రజలకు సేవకుడు లాగ పని చేస్తానని, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. రైతు కష్టాలు ఎరిగిన నాయకుడు, రైతులను అన్ని విధాలుగా ఆదుకొనే రైతు పక్షపాతి కెసిఆర్ అని, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే విజయానికి నాంది పలుకుతాయని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ ప్రచారంలో ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు భూక్యా ప్రసాదరావు, మహిళా నాయకురాలు వగ్గెల పూజిత, బానోత్ పద్మావతి, మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, నాయకులు జంగాల ఉమామహేశ్వరరావు, దోసపాటి రాంబాబు, దావా రామయ్య, చల్లా రమేష్- రాంబాబు, ఇనపనూరి రాంబాబు, పెద్దగౌండ్ల పుల్లారావు, పోట్రు వెంకటేశ్వరావు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత మిత్రులు మళ్లీ ఒకటయ్యారు









దీంతో స్వల్ప ఓట్ల తేడాతో జలగం వెంకటరావు ఓటమి పాలయ్యారు. ప్రస్తుత జరుగుతున్న ఎన్నికలలో పొంగులేటి ముఖ్య అనుచరుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశించారు. కానీ పొత్తులలో భాగంగా కొత్తగూడెంను సిపిఐకి కేటాయించడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనే ఆలోచన చేశారు కానీ కొన్ని అనివార్య కారణాల చేత పోటీ చేయకుండా ఆగిపోయారు. కొన్ని రోజుల క్రితం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సిపిఐకు మద్దతు తెలపాలని కోరడంతో టికెట్ ఆశించి భంగపడ్డ ఊకంటి గోపాలరావు దానికి నిరాకరించారు. ఇటీవల కాలంలో హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారనే వార్తలు సైతం వినిపించాయి. అధికార పార్టీకి చెందిన ఓ ఎంపీ, కొంతమంది ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు బాగా ఒత్తిడి తీసుకోవచ్చారు. రెండు రోజుల క్రితం ములకలపల్లి మాదారంలో ఊకంటి గోపాలరావు నివాసానికి జలగం ప్రసాద్‌బాబు వెళ్లి ఇద్దరి మధ్య సయోధ్యను కుదిరిచి ఒకటి చేసినట్టు సమాచారం. శుక్రవారం మంచి ముహూర్తం చూసుకొని ఆయన మరోసారి జలగం శిబిరంలో చేరిపోయారు. ఇద్దరు కలిసి పాల్వంచ మండలం జగన్నాథపురంలోని పెద్దమ్మగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 2014లో కలిసి వచ్చిన ఇనోవా వాహనంలో ఇద్దరు కూర్చొని ప్రచారం ప్రారంభించారు. పెద్ద ఎత్తున అభిమానులు అనుచరులు వెంటరాగా గోపాలరావు జలగంతో జతకట్టారు. పాల్వంచకు చెందిన మరో నాయకుడు చింత నాగరాజు సైతం గోపాలరావుతో పాటు జలగం శిబిరంలో చేరిపోయారు. మరికొందరు మైనార్టీ నాయకులు సైతం ఊకంటి బాటలో జలగం శిబిరానికి వస్తున్నట్టు సమాచారం. సుజాతనగర్ చెందిన కాంగ్రెస్ నాయకుడు లింగం పిచ్చిరెడ్డి సైతం జలగం శిబిరంలో చేరిపోయారు. దీంతో వివిధ ప్రాంతాల్లో బలం, బలగం పెరుగుతున్నాయని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రచారంలో తనదైన రీతిలో దూసుకుపోతున్న జలగం కొత్తగూడెం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు ప్రచారంలో తన వ్యూహాలకు పదును పెట్టారు. ముందుకు దూసుకెళు తున్నారు. నామినేషన్ వేస్తారో, వెయ్యరో అనుకున్న దశ నుండి ఫార్వర్డ్ బ్లాక్ నుండి నామినేషన్ వేసి సంచలన సృష్టించారు. పిలవకుండానే వేలాదిమంది నామినేషన్ ప్రక్రియకు తరలివచ్చారు. క్యాంప్ కార్యాలయం జనంతో కిక్కిరిసిపోయింది. ఈ దశలో క్యాంప్ కార్యాలయానికి వచ్చిన అభిమానులను చూసి పలువురు అశ్చర్యం. ఇదిలా ఉండగా ప్రశాంతంగా ప్రచారంలో ముందుకు దూసుకెళ్తూ, జలగం రోజురోజుకు తన బలాన్ని, బలగాన్ని పెంచుకుంటున్నారు. ప్రత్యర్థులకు ఊహకందని విధంగా, ఆయన గతంలో తన వద్ద నుండి బయటకు వెళ్లిన వాళ్లను ఒక్కొక్కరిని తన వైపుకు తిప్పుకుంటూ రాజకీయ చతురత చాటుతున్నారు.



## 15వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చీమల సుజాత



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ను ఎన్నికల్లో గెలిపించాలాని స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ చీమల సుజాత ప్రచారం నిర్వహిస్తున్నారు. హరి గల గిరిజన బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉంటూ అన్ని విధాల సహకరిస్తున్న టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావును మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని సుజాత అన్నారు. తన వార్డులోని గడపగడపకు తిరుగుతూ పార్టీ మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ గడపగడపకు కార్యక్రమంలో కరటి రమేష్, తెనాలి రామ్మూర్తి, సోను, మంచాల రాణి, ఐలయ్య, బెడుదాం రామ్‌కోటి, పాల్గొన్నారు.

## కారు గుర్తు పై ఓటు వేసి వనమా వెంకటేశ్వరరావును గెలిపిద్దాం

**- టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా.**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వరరావు సింగరేణి కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటును అభ్యర్థించారు. శుక్రవారం జీకే ఓసిపి, పీవీకే-5గని , ఏరియా వర్క్‌షాప్ గేట్ బయట టిబిజికెఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగులో వనమా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మీద వున్న ప్రేమ, గౌరవంతో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద వున్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు సింగరేణిలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఇక తాను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కేజీఎం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చిన ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం వున్నాయన్నారు. 20సంవత్సరాల క్రితం 5బి గనిని మూసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తే నేను ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆ మైన్ కాపాడడం జరిగినది. అదేవిదంగా వీకే 7మైన్ మూసివేస్తే కార్మికులు ఇతర ఏరియాలకు ట్రాన్సవర్ కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగినది. వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు. ఇకనుండి కార్మికులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిస్కారం చేస్తానని నన్ను గెలిపించడం ద్వారా కెసిఆర్‌ని మూడోసారి ముఖ్య మంత్రిగా చేయడంకోసం కార్మికులందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం నియోజక వర్గ అధికార ప్రతినిధి జేవీఎస్‌చౌదరి, చుంచుపల్లి ఎంపిపి బాధవత్ శాంతి, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, అబ్దుల్‌ఉమర్, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్‌కె.గౌస్, తొగారు రాజశేఖర్, గోపు కుమార్, పోశం శ్రీని, గడప రాజయ్య, బుటిక రాజేశ్వర్ రావు, మోహన్‌రెడ్డి, జల్లి కిరణ్, సకినాల సమ్మయ్య, సవీర్, రవీందర్, నిమ్మల సాగర్, శ్రీనివాస్, శంకర్, బాబు, రమాకాంత్, అజీమ్, వేణు, భరత్, నరసింహారావు, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మికుల శ్రేయస్సే బిఆర్ఎస్ లక్ష్యం







**– బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా**

20సంవత్సరాల క్రితం 5బి గనిని మూసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తే నేను ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆ మైన్ కాపాడడం జరిగినది. అదేవిదంగా వీకే 7మైన్ మూసివేస్తే కార్మికులు ఇతర ఏరియాలకు ట్రాన్సవర్ కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగినది. వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు. ఇకనుండి కార్మికులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిస్కారం చేస్తానని నన్ను గెలిపించడం ద్వారా కెసిఆర్‌ని మూడోసారి ముఖ్య మంత్రిగా చేయడంకోసం కార్మికులందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరారు.

**– ఆనాడు కొట్లాడిన గని మూసేస్తా అంటే ఒప్పుకోలేదు**

చంద్రబాబుతో మాట్లాడిన గని మూసివేతను నిలిపివేశా కార్మిక కుటుంబాలు నాతోనే ఉన్నారు. కార్మికుల లోకం మొత్తం నాతోనే ఉన్నారు వాళ్లకు నేను చేసిన సేవ ఈనాడు మర్చిపోరు. గతంలో ఫైబిక్ గనిని మూసి వేస్తాం అంటే అమర నిరాహార దీక్ష చేశాను ప్రభుత్వం దిగి వచ్చింది ఆనాటి డైరెక్టర్లు గురుకుల పరుగులు పెట్టారు. సింగరేణి సంస్థ మొత్తం వేలాది మంది కార్మికులతో పాటు కార్మికులకు కుటుంబాలను తరలించాలని చూశారు.





ఆ ప్రక్రియను ఆడుకున్నది నేనే. ఆనాటి డైరెక్టర్ తో పాటు స్థానిక జీవనతో మాట్లాడి గని తరలించకుండా కొట్లాడిన ఘనత నాది. అదే స్పూర్తితో ఈరోజు మీ ముందుకు వచ్చాను. ఓట్లు అడుగుతున్నా. నన్ను ఆదరిస్తారా లేక స్థానికేతలను ఆదరిస్తారు చెప్పండి ఒకసారి ఇది వనమా వెంకటేశ్వరరావు సూటి ప్రశ్న. ఎన్నికల ప్రచారం భాగంగా శుక్రవారం ఫైబి గనితోపాటు జీకే ఓ సి వర్క్ షాప్ తదితర ప్రాంతాల్లో ఆయన విస్తృత ప్రచారం చేశారు. కానీ విని ఎరుగని రీతిలో ఏ పార్టీకి నీరాజనం పలకని కార్మిక లోకం వనమాకు అడుగడుగునా నీరాజనం పలికారు కార్మికులు. ఈ సందర్భంగా ఫైబి గన్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు వనమా అంటే కార్మికులు....కార్మికులు అంటేనే వనమా.. వనమా ప్రసంగిస్తున్నంత సేపు కార్మికులు చెప్పట్లతో స్వాగతం పలికారు... ఈ కోణంలో వర్మ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కార్మికులతో అభినవభవ సంబంధం నాకు ఉంది ఈ బంధాన్ని ఎవరు విడదీయలేరు. ప్రతి కార్మిక కుటుంబంతో నాకు స్నేహబంధం ఉంది ఎన్ని విధాలుగా ఎంతమంది కొట్లాడిన మా బంధాన్ని విడదీ లేరు అంటూ ప్రసంగించారు వనమా. సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ కార్మికుల సైతం ముక్తకంఠంతో ఒకే మాట ఒకే బాట అంటూ ఎన్నికల్లో విజయం నీదే అంటూ హామీ ఇచ్చారు కార్మికులోకం. సింగరేణి కార్మిక ప్రాంతాల్లోని గనుల్లో పర్యటించిన వనమాకు అడుగడుగునా నీరజనం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం నియోజక వర్గ అధికార ప్రతినిధి జేవీఎస్‌చౌదరి, చుంచుపల్లి ఎంపిపి బాధవత్ శాంతి, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, అబ్దుల్‌ఉమర్, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్‌కె.గౌస్, తొగారు రాజశేఖర్, గోపు కుమార్, పోశం శ్రీని, గడప రాజయ్య, బుటిక రాజేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి, జల్లి కిరణ్, సకినాల సమ్మయ్య, సవీర్, రవీందర్, నిమ్మల సాగర్, శ్రీనివాస్, శంకర్, బాబు, రమాకాంత్, అజీమ్, వేణు, భరత్, నరసింహారావు, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ స్వామిని పార్టీ నుంచి బహిష్కరణ

**– పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆగ్రహించిన టిడిపి శ్రేణులు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గంలో టీడీపీ ఏ పార్టీకి మద్దతు ఇంకా ప్రకటించలేదని. ఎవరికి మద్దతు ఇస్తే కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రతి కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుంటున్నామని. అంతలోనే కొత్తగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షులు కొండస్వామి సిపిఐకి టిడిపి మద్దతు ప్రకటిస్తుందని ప్రకటించడం పట్ల కొత్తగూడెం టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రాష్ట్ర అధ్యక్షులు కాపా కృష్ణమోహన్, కొత్తగూడెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ (బీసీనేత) కనుకుంట్ల కుమార్, టిడిపి శ్రేణులు ఆమోదంతోని కొండస్వామిని పార్టీ నుంచి బహిష్కరించారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీని భ్రష్టు పట్టించాలని చూస్తే



సహించేదే లేదని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి అందరు ఉండాలని ఎంతటి పెద్ద నాయకుడైన పార్టీని వ్యతిరేకిస్తే ఇదే జరుగుతుందని పేర్కొన్నారు. కొండ స్వామిని పార్టీ నుంచి బహిష్కరించడం పట్ల పాల్వంచ పట్టణ అధ్యక్షులు కళ్యాణం లక్ష్మీపతి, జిల్లా టిడిపి నాయకులు కత్తి శ్రీను, చారుగుండ్ల దేవిప్రసాద్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.సర్వర్, సుజాతనగర్ పార్టీ మండల అధ్యక్షులు మండవ సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎండి.అక్బర్ పాషా, చుంచుపల్లి మండల అధ్యక్షులు మన్నేపల్లి కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.తాజ్, ఐటీడీపీ నేత కముజు ఆనంద్, తెలుగు యువత నేత తాండూరి దుర్గాప్రసాద్, పట్టణ తెలుగు యువత నేత ఎం.సాయిప్రకాష్, కొత్తగట్టు భార్గవ్, హరిసింగ్ నాయక్, గోవిందునాయక్, మైనార్టీ నాయకుడు షబ్బీర్ పాషా, వినోద్ బహిష్కరణ తీర్మానాన్ని ఆమోదించారు. ఇప్పటినుండి తెలుగుదేశం పార్టీకి కొండస్వామికి ఎటువంటి సంబంధం లేదని ప్రకటించారు.

# సిపిఐదే గెలుపు

**- మా మద్దతు మీకే.**

**- బడుగు బలహీన వర్గాల నాయకుడు కూనంనేని**

**- టిడిపి నాయకులు కనగాల అనంత రాములు**





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల నాయకుడు కూనంనేని సాంబశివరావుకే మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో టిడిపి నాయకులు కనగాల అనంత రాములు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, ప్రజాపంథా బలపరుస్తున్న సిపిఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మద్దతునిస్తుందని తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావును శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెంలో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉండి అనేక అభివృద్ధి పథకాలు తీసుకువచ్చానని అన్నారు. కానీ ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం పట్టణానికి టూరిస్టుల వస్తు జనాలకు కల్లబొల్లి మాటలు చెబుతున్న నాయకుడు అభివృద్ధి అంటే నేను నేనంటేనే అభివృద్ధి అంటూ మాయ మాటలు చెప్పుకుంటూ నియోజకవర్గంలో ప్రచారాన్ని సాగిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పట్ల వారికి అందవలసిన అభివృద్ధి పథకాల పట్ల అనునిత్యం పోరాటం సాగిస్తుంది సిపిఐ పార్టీ. పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించి వారి అభివృద్ధికి నా నాయకత్వంలో బాటలు వేశాం. కొత్తగూడెంలో బైపాస్ రోడ్డు నిర్మాణంలో నా కృషి ఎనలేనిది. నా హయాంలోనే కేటీపీఎస్ ఏడవ దశ సైతం ప్రారంభమైంది. అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా నేను తెచ్చిన నిధులను అభివృద్ధి పథకాలను మేము చేశామంటూ చెప్పుకోవడం దౌర్భాగ్యం. పూటకో పార్టీలు మారే మీరు అభివృద్ధికి తోడ్పాటు పడ్డారంటే సిగ్గుచేటుగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, అన్నింటినీ కలుపుకొని ఈ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిన ఘనత సిపిఐ పార్టీకి ఉందన్నారు. బయ్యారం గనులను దోచుకుపోతుంటే అక్కడ జరిగిన కుంభకోణాన్ని ఆనాడు బయటపెట్టింది నేనేనని ఆయన తెలిపారు. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిని నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు రత్నాకర్, టీజేఎస్ నాయకులు మల్లెల రామనాథం, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, చింతలపూడి శేఖర్, సిపిఐ పార్టీ నాయకులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కొండా స్వామి, వేణు, ఆదిబాబు, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్‌న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణ సమీప వ్యవసాయ కళాశాల ప్రాంతంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. మండలంలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన జి ఉమామహేశ్వరరావు(44) అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ కళాశాల సమీపంలో అదుపుప్పి ఢీ కొన్నాయి. దీంతో ఉమామహేశ్వరరావు అక్కడికక్కడే మరణించాడు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి దార్యప్తు చేస్తున్నారు.



# గెలుపు దిశగా హరిప్రియ

**హరిప్రియ ఎక్కడికి వెళ్లినా జన సముద్రమే**
**- ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న హరిప్రియ నాయక్**
**-అంచనాకు మించి ఎన్నికల సభకు హాజరవుతున్న ప్రజలు**







**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)** - ఇల్లందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ గెలుపు దిశగా ప్రయాణిస్తున్నదని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలకు ఎక్కడికి వెళ్లినా అశేష జనం హాజరవుతున్నారు. శుక్రవారం గార్ల మండలంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గార్ల మండలంలోని వివిధ పార్టీలకు చెంది న వందలాదిమంది కార్యకర్తలు టిఆర్ఎస్ లో కలుస్తున్నారు. మద్దివంచ, రాంపురం, గ్రామపంచాయితీలలో హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆ గ్రామానికి చెందిన రైతు కూలీలు నిరాజనం పలికారు. అదేవిధంగా మద్దివంచ గ్రామపంచాయితీలో ఎన్నికల ప్రచారం ప్రారంభించగా ప్రచారంలో భాగంగా మద్ది వంచ గ్రామంలో గార్ల మండల సిపిఐ పార్టీ మహిళా అధ్యక్షురాలు బాలమ్మ, మద్దిమంచ గ్రామ సిపిఐ వార్డు సభ్యులు పిల్లి వీరయ్య, బైరోధు మరియు 30 కుటుంబాలు ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బిఆర్ఎస్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో హరిప్రియ నాయక్ వీరఅభిమాని తోకల శ్రీకాంత్ ఉషారాణి కుమార్తెకు నామకరణ చేయగలరని హరిప్రియ నాయక్ ని కోరగా పాపను దీవిస్తూ హాసిని ప్రియ అని నామకరణం చేసి ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచార సభలలో హరిప్రియ నాయక్ మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా గత 5 సంవత్సరాలలో గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు హరిప్రియ నాయక్ వివరించారు. మళ్లీ అధికారంలోకొచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరీ సహకారంతో ఇల్లందు నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసుకుందామని, తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చుకో పోతున్నామనీ, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తామని, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల రూపాయలు జీవన భృతి అందిస్తామనీ, ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తున్నామన్నారు. గార్ల మండలంలోనీ ప్రతి గ్రామంలో సిసి,బిటి రోడ్లు పూర్తి చేసుకున్నామనీ, రాంపురం గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి రాంపురం పాకాల యేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 15 కోట్లు మంజూరయ్యాయనీ, త్వరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హరిప్రియ తెలిపారు. మీ అందరి ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి దీవించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమాల్లో మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి ఆంగోత్ బిందు గార్ల మండల పార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గార్ల ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, ఎంపీటీసీలు మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, రైతుబంధు మండలాధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖదీర్‌బాబా, ఆయా గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పండుగ

-నాగేంద్రునికి భక్తుల ప్రత్యేక పూజలు



అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-నాగులచవితి పర్వదినాన్ని శుక్రవారం అశ్వారావుపేటలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వినాయకపురం, నారాయణపురం, ఆసుపాక, అచ్యుతాపురం, తిరుమలకుంట, నారంవారిగూడెం, ఉసిర్లగూడెం, మామిళ్ళవారిగూడెం, నందిపాడు, అనంతారం, ఊట్లపల్లి తదితర గ్రామాలలో నాగుల చవితి వేడుకలు జరిగాయి. ఈ నేపథ్యంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేంద్రునికి ప్రీతిపాత్రమైన ఆవుపాలు, కోడిగ్రుడ్లు, ప్రసాదాలను తయారుచేసి పుట్టల వద్ద నాగేంద్రునికి పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని వినాయకపురం ఆలయాల సమీపంలో పుట్టల వద్ద, పట్టణంలోని శిరిడిసాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలనీలతో పాటు పలు ప్రాంతాలలో పంట పొలాల వద్ద గల పుట్టల్లో, జీలుగుమిల్లి సుబ్రహ్మణ్వేశ్వరస్వామి ఆలయం వద్ద నాగేంద్రునికి పాలుపోసి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాగేంద్రునికి నైవేద్యాలు సమర్పించి మొక్కబడులను చెల్లించుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

-పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినపేట అసెంబ్లీ అబ్జర్వర్ గణేష్ ఐఎఎస్




అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను పరష్కరించుకొని అధికారులు, సిబ్బంది తమ తమ విధులను పగడ్బంధీగా నిర్వహించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ గణేష్ ఐఎఎస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో నియోజకవర్గంలోని సెక్టార్ అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని నియమ నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. అందరి సమన్వయ సహకారాలతో ఎన్నికలు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు చేపట్టాలని అన్నారు. అనంతరం మండలంలోని అచ్యుతాపురం, నారంవారిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని, వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి పట్టం కట్టాలి

బిఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు అమలు

-ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)- కెసిఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఓటర్లను కలుసుకున్నారు. పట్టణ సమీప దొంతికుంటతో పాటు అశ్వారావుపేట పట్టణంలోని దుకాణ సముదాయాలకు తిరుగుతూ టౌన్ పార్టి ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ మేనిఫెస్టో ను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రతీ గడపకు వెళ్ళి ప్రతి ఒక్కరినీ ఓట్లు అడుగుతు మేనిఫెస్టో ఇచ్చి కారు గుర్తుపై ఓటు వేసి బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డికెఎం మహిపాల్, కోటగిరి సీతారామస్వామి, జూపల్లి రమణారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కంచర్ల సత్యనారాయణ, లింగిశెట్టి వెంకటేశ్వరరావు, సోమని రమేష్, లింగంకుంట కృష్ణ, త్రినాథ్, వెంకటేష్, శివ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ రోడ్ షో కి వెలుతూ వ్యక్తి మృతి

- సంతాపం తెలిపిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా సతీమణి సుధారాణి



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - రాహుల్‌గాంధీ మణుగూరు రోడ్ షోకు శుక్రవారం అశ్వాపురం మండలం జగ్గారం గ్రామం నుంచి జనాలను తరలిస్తున్న ట్రాక్టర్ ప్రమాదావశాత్తు తిరగబడడంతో సోడే వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలపాలై మరణించారు. పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు 100 పడకల ఆసుపత్రి వద్ద వారి పార్ధీవ దేహాన్ని నిలిపారని తెలుసుకున్న పినపాక నియోజకవర్గ భారాస పార్టీ బలపరిచిన శాసనసభ అభ్యర్థి రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి మార్చురీలో ఉంచబడిన వెంకటేశ్వర్లు పార్ధీవ దేహాన్ని వీక్షించి మృతుని కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

# అధిష్టానం నిర్ణయనికి కట్టుబడి ఉంటా

**అదినాయకుడు అండగా ఉంటా కనుకుంట్ల**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – అధినేత కష్టాల్లో ఉన్నపుడు అదినాయకుడుకి, టీడీపీ పార్టీకి అండగా ఉంటానని, తెలంగాణలో పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి శిరసవహిస్తానని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కొత్తగూడెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ (బీసీనేత) కనుకుంట్ల కుమార్ అన్నారు. శుక్రవారం సుజాతానగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలం కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ముఖ్య నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ పోటీ చేయడం లేదని ఎవరు ఆదర్య పడవద్దని తెలంగాణలో భవిష్యత్తు టీడీపీదేనని నేతలు కార్యకర్తలు ఎవరు బాధపడొద్దు అని అర్ధం చేసుకోవాలని, అదినాయకుడు కష్టాలో ఉన్నారన్నారు. ఈ సమయంలో మనం పార్టీకి అధినేతకు అండగా ఉందామని తెలంగాణలో టీడీపీ పోటీ విరామించుకోవడం కొందరు అభిమానులకు మనస్తపం కలిగించవచ్చునన్నారు. కాని అది గొప్ప నిర్ణయమని పోటీ చేయనంత మాత్రాన తెలంగాణలో టీడీపీ లేదని అనుకోవడం మూర్ఖత్వమే అన్ని పోటీ చేయకపోవడం అది రాజకీయ ఎత్తుగాడా అన్ని దుష్టశక్తులు ఏకమై విషం చిమ్ముతూ అష్ట దిగ్బంధం చేసినప్పుడు ఒక అడుగు వెనకకు వేయడం అంటే అది రాజకీయ ఎత్తుగడ అని, బాబుని రాజకీయ సమాధి చేయాలనీ దుష్టశక్తులు వేసిన ఎత్తుగడకు చెక్ పెట్టడానికి బాబు తెలివిగా తీసుకున్న నిర్ణయం అన్నారు. ఈ దెబ్బతో ముగ్గురు ద్రోహులలో ఒకడు అధికారం కోల్పోతాడని మరొకరు చివరికి మూలస్థంభం కూలిపోతుందని ఇది వాస్తామని టీడీపీ అభిమానులను, నాయకులు కార్యకర్తలు ఎవరు అసంతృప్తికి లోనుకావదన్నారు. అనంతరం సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి మండలం కమిటీల అభిప్రాయని తీసుకున్నారు. చుంచుపల్లి మండలం అధ్యక్షులు మన్నేపల్లి కోటయ్య మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తే కచ్చితంగా మొట్ట మొదటి గెలిచే సిటు కొత్తగూడెం అన్ని బలమైన (బీసీ నేత) కనుకుంట్ల కుమార్ ఎమ్మెల్యే అయేవారన్నారు. సుజాతనగర్ మండలం అధ్యక్షులు. మండవ. సురేష్, ప్రధాన కార్యదర్శి. ఎండీ.అక్బర్‌పాషా మాట్లాడుతూ. కనుకుంట్ల కుమార్‌కి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షులు శివనాయక్, చుంచుపల్లి మండలం ప్రధాన కార్యదర్శి ఎండీ.తాజ్, ఐటీడీపి నేత ఆనంద్ పార్టీ అదినాయకుడికి అండగా ఉంటాంన్నారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం అన్ని ప్రతి నాయకులు తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు రమణరావు, చారుగుండ్ల దేవిప్రసాద్, కొండస్వామి, ఎండీ.సర్వర్, బొల్లోజు చారి, ఎండీ.అక్బర్ పాషా, మన్నేపల్లి కోటయ్య, మండవ సురేష్, ఎండీ.తాజ్, శివనాయక్, కమోజు ఆనంద్, దుర్గప్రసాద్, ఆర్‌కె.ప్రసాద్, మిరియాల సత్యనారాయణ, భార్గవ్, అనురాగ్, మహిళా నేత చాందిని, నీలా, తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం.. వనమాకు పట్టం కడదాం.



**- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ నే ఆదరించాలి.**

**-ఎమ్మెల్యే అభ్యర్థి వనమా**

**- నిర్విరామంగా సాగుతున్న వనమా, ఎడవల్లి ఎన్నికల ప్రచారం**



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్) – నిరుపేదల కన్నీళ్లు తుడిచి.. బాధలు తీర్చిన బీఆర్ఎస్ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అండగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని చంద్రాల గూడెం, తుమ్మల గూడెం, రేగుల గూడెం, మామిడిగూడెం, కొత్త గుంపు, బంజర, మల్లారం, నరసింహసాగర్, లక్ష్మీదేవి పల్లి, కొత్తూరు,ఉల్వనూరు, మందడదేర కలపాడు, మొండికుంట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం) లలో ప్రచారాన్ని నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించి భారత రాష్ట్ర సమితికి మద్దతు ప్రకటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యా, వైద్య, సామాజిక రంగాలలో తెలంగాణ ప్రజలు అత్యున్నత స్థానానికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి చెందిన అందుకే ప్రజలందరూ మరోసారి కేసీఆర్ని ముఖ్యమంత్రి చేయాలని అందుకోసం కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ కోరారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఇంటికి వస్తున్నాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ చెప్పిన మాటను అనుసరిస్తూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. నడకదారి లేని గ్రామాలు, కానరాని ప్రగతి చక్రాలు, శిథిలావస్థకు చేరువలో సాగునీటి పథకాలు, వేసవి వచ్చిందంటే ఇబ్బందిపడే పల్లెలు, ఆసరా లేక ఆకలితో అలమటించే అభాగ్యులు ఇదంతా రాష్ట్రం ఏర్పడకముందని, తెలంగాణ ఆవిర్భవించిన తరువాత ఇంటింటికి భగీరథ జలాలు, మిషన్ కాకతీయతో పైర్ల , పచ్చదనం, ఇళ్ల ముంగిట ధాన్యం రాశులు ఇది ప్రస్తుత పరిస్థితి పదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధితో పాటు తలసరి వృద్ధి, స్థూల సంక్షేమ ఉత్పత్తి పెరుగుదల నమోదైందని ఎమ్మెల్యే వనమా పేర్కొన్నారు. రైతులు బాధ పడకూడదనే ఉద్దేశంతో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతుబీమా వంటి అనేక వినూత్న పథకాలతో రైతులను రాజును చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో రాయితీ పథకాలతో ప్రోత్సహిస్తూ వ్యవసాయం అంటే పండుగలా మార్చిన ప్రభుత్వం ఉందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రానున్న రోజుల్లో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వంముందుకు పోతుందని మీకు మనవి చేసుకుంటున్నానని కావున ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని కేసీఆర్ సహకారంతో ఒక బంగారు తునకగా మార్చే బాధ్యత నాది అని వనమా పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో దేవుడి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మరొకసారి కేసీఆర్ ఆధ్వర్యంలో పనిచేసే అవకాశం కల్పించాలని విన్నవించారు..ఈ కార్యక్రమంలో పలు గ్రామాల్లో భారాస నాయకులు, కార్యకర్తలు, జోరుగా హుషారుగా డప్పులు, భాజా భజంత్రీలు, యువకుల కేరింతలతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రచారానికి మద్దతు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరికీ జైలు శిక్ష



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గొల్లపూడి భానుమతి శుక్రవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా... కూనవరం గ్రామానికి చెందిన గంధ మల్ల ప్రవలిక తన తల్లి ఇల్లు అయిన బూర్గంపాడు మండలం మోతే గ్రామానికి క్రిస్టమస్ పండుగకు వచ్చినదని, తను చదువుకునే రోజుల్లో కృపానందం కుమారుడు అడ్డు మల్యాకి తనను వేధించిన విషయంలో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా కౌన్సిలింగ్ చేసి రాజీ చేసినారు. అది మనసులో ఉంచుకొని తన అమ్మానాన్నలను చంపాలని దురుద్దేశంతో ఉండి 26 డిసెంబర్ 2019 న తన నాన్న ను ఇంటి నుండి బయటకు రోడ్డు మీదకు పిలిచి మాట్లాడుతుండగా గొడ్డలితో వచ్చి తన నాన్న గడదేశి అచయ్య తలపై నరికినాడు. అది చూసి తన అన్న పవన్ కళ్యాణ్,తన అమ్మ మంగ ఎందుకు కొడుతున్నారని అడగగా కోపిరి ఉదయ్ కుమార్, అడ్డు జేమ్స్ అని వారు వచ్చి కర్రలతో మా అన్న తలపై నాన్న తలపై అమ్మ గుడపై కూడా కర్రలతో కొట్టినారు. తన అన్న కింద పడిపోగా తాను అడ్డుగా వెళ్లగా అడ్డు అఖిల్ కర్రతో తన తలపై కొట్టి కాలితో తన తల, కడుపుపై తన్నినాడు. అప్పుడు తాను 5 నెలల గర్భవతి, తాను ఏడుస్తూ కేకలు వేయగా చుట్టుపక్కల వారు రాగానే వారిద్దరూ గొడ్డలితో, కర్రతో పారిపోయినారు. అని అదే రోజు 26-12-2019 న ఫిర్యాదు చేయగా అప్పటి బూర్గంపాడు సబ్ ఇన్స్పెక్టర్ బి.బాలకృష్ణ చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం జపానియా అలియాస్ అఖిల్, కోపిరి ఉదయ్ కుమార్ లపై కోర్టులో చార్జీ దాఖలు చేశాడు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. అడ్డి జపానియా అలియాస్ అఖిల్, కోపిరి ఉదయకుమార్‌లపై నేరం రుజువైన దని కోర్టు పేర్కొంటూ, భారత శిక్షాస్మృతి 307 ప్రకారం చెరి రెండు సంవత్సరములు జైలు శిక్ష, ఇద్దరికి 2000/- జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్‌ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీరజ్ ఫిర్దౌసి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బూర్గంపహాడ్ (పి.సి.) సురేష్‌లు సహకరించారు.

## అసెంబ్లీలో హరిప్రియ మళ్ళీ తన గళాన్ని వినిపిస్తుంది

**– మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్**



ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు నియోజకవర్గంలోని అనేక సమస్యలను మళ్లీ అసెంబ్లీలో వినిపించాలంటే బానోత్ హరిప్రియ హర్సింగ్ నాయక్‌ను ప్రజలు గెలిపించాలని మున్సిపల్ మరియు వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మడత వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని ఆయన వైస్ చైర్మన్ సయ్యద్ జానీ, పట్టణ అధ్యక్షులు నాదెళ్ల శ్రీనివాసరెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ తోట లలిత శారదా, ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ కమల్ కుమార్ కోరిలతో కలసి నిర్వహించారు. తొలుత 6వ వార్డు కౌన్సిలర్ తోట లలిత శారదాతో బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని బానోత్ హరిప్రియ నాయక్ గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తన పాలనా కాలంలో 6వ వార్డు నందు చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్‌ని ఈనెల 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించి మరో మారు ఇల్లందు సమస్యల పట్ల అసెంబ్లీలో గలాన్ని వినిపించే అవకాశాన్ని కల్పిద్దామంటూ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఆరో వార్డు కౌన్సిలర్ కమల్ కుమార్ కోరి,వార్డ్ కమిటి సభ్యులు కొప్పుల సమ్మయ్య, ముత్యాల శ్రీనివాస్, కొమరయ్య, సందీప్, అనూష, సాయి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు సీనియర్ నాయకులు 'తమ్మారపు' రాజీనామా



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తమ్మారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాసన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కు ఆకర్షితులైనానని, మేనిఫెస్టో సామాన్య ప్రజలకు అనుకూలంగా ఉందని, ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రానున్న రోజులో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందే విధంగా పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. త్వరలో ప్రస్తుత ఎమ్మెల్యే, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

# పెనుబల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** సత్తుపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు పొట్లపల్లి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మట్ట రాగమయి దయానంద్ కు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పెనుబల్లి గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వేముల కిరణ్, చలమాల రాజకుమార్, కాటిని చెన్నకేశవులు, పానుగంటి మాధవరావు పొట్లపల్లి కృష్ణవేణి, వేముల మౌనిక, చలమల శ్రీలక్ష్మి, కాటిని వరలక్ష్మి, పానుగంటి నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులుగా

## - వేముల మాధవరావు.



**వైరాసూర్యమేజర్ న్యూస్::-** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుల పగా వేముల మాధవరావు. ప్రధాన కార్యదర్శిగా దొడ్డ వరప్రసాదరావు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వై. కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కౌన్సిల్లో భాగంగా నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సదానందం గౌడ్. పర్వత రెడ్డి అభినందనలు తెలియజేస్తూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా కమిటీ కృషి చేయాలని పోరాట మార్గం లో పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కరామ తలి. గోపాల్ రావు. అడిషనల్ జనరల్ సెక్రటరీలుగా కరుణాకర్ జిల్లా కోటయ్య చలపతిరావు. వైస్ ప్రెసిడెంట్ గా మాలిని. బాణాల వెంకటేశ్వరరావు. జానకిరాణి. మగ్బుల్ ఖాన్. జగదీష్. రాజ్యలక్ష్మి. ఆర్థిక కార్యదర్శిగా జలగం ప్రసాద్. కార్యదర్శులు నరేందర్. శ్రీకాంత్. వి సత్యనారాయణ. దొడ్డ వెంకటేశ్వరావు. బానోత్ రాము. పుల్లయ్య చారి. షేక్ సైదా .నాగమణి. చిరంజీవి. నిర్మల. జ్యోతి. తదితరులు కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

# అత్యధిక మెజారిటీతో సండ్ర గెలుపు ఖాయం

**-ఎంపీ నామ నాగేశ్వరరావు**

**-15 ఏండ్లలో ఏమి చేశానో మీకు తెలుసు**

**-ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**-గెలిచిన వారం రోజుల్లో దళిత బంధు,బీసీ బందు అమలు చేస్తాం**



**కల్లూరు నవంబర్ 17 (సూర్య న్యూస్):** మండల పరిధిలోని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా యర్రబోయినపల్లి,చంద్రుపట్ల, పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, నారాయణపురం గ్రామంలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వర మాట్లాడుతూ గ్రామ ప్రజానిక అభిమానాన్ని చూస్తే సండ్ర వెంకట వీరయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఈ జనాన్ని చూస్తేనే అర్థమవుతుందని వారు పేర్కొన్నారు. సీతారాం ప్రాజెక్టు పూర్తి చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, ప్రాజెక్టు పనులు పూర్తి కాగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రెండు పంటలకు సమృద్ధిగా నీళ్ళు అందుతాయని 11 సార్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కొరకు ఏమి చేసిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరెంటు కొరకు రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఒక రైతుబిడ్డగా నాకు తెలుసని ఆయన పేర్కొన్నారు. రైతుల కష్టం ఎరిగి 24 గంటల కరెంటును అందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని,కాంగ్రెస్ పరిపాలనలో ఉన్న రాష్ట్రాలను ఒకసారి ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రజలలో నిత్య ఉంటూ,ప్రజల నాడి తెలిసినటువంటి వ్యక్తి నాలుగోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించి సండ్ర ను దీవించాలని కోరారు.సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ 15 సంవత్సరాల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించి ఆదరించారని, మరలా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారం రోజుల్లోగా దళిత బంధు నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు అందేలా కృషి చేస్తానని, బీసీలకు బీసీ బందుతో యాదవ సోదరుల రుణం తీర్చుకుంటానని, మేనిఫెస్టిలో రూపొందించిన హామీలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించే దిశగా ముందుకు సాగుతానని, మరొకమారు ప్రజలు నన్ను అధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని, ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, గ్రామ సర్పంచులు సింగి సాల పద్మ ప్రసాద్, గొల్లమందల ప్రసాద్, అక్కిరెడ్డి అనూష, కువ్వారపు విజయరావు, బైరెడ్డి నరసింహ రెడ్డి, కీసర వెంకటేశ్వర రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ వైస్చైర్మన్ కాటమనేని వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర తనయులు

**-యువతలో జోష్ నింపుతున్న భార్గవ్ - తేజ**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య తనయులు ప్రచారం నిర్వహించడంతో బిఆర్ఎస్ పార్టీ యువకుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. పెనుబల్లి మండలం మండలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో యువ నేతలు ఎమ్మెల్యే సండ్ర కుమారులు భార్గవ్, తేజ్ లు తన తండ్రి బిఆర్ఎస్ అభ్యర్థి సెంటర్ వెంకట వీరయ్యను కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో జోష్ ని నింపారు. ఎస్సీ కాలనీ యువత యువ నేతలకి ఘనంగా స్వాగతం పలుకారు. ఈ కార్యక్రమంలో మండాలపాడు సర్పంచ్ తడికిమళ్ళ మంగమ్మ, ఎంపీటీసీ నిర్మల, బిఆర్ఎస్ నాయకులు తడికమళ్ళ తాతారావు, సురేష్, మోరంపూడి మధు, పండు, సాంబారు వెంకట్, ఎస్సీ కాలనీ యూత్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బూతులెవల్ ఇంచార్జ్ నీరుకొండ సతీష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లోకి చేరిక

**-పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ బూతులెవల్ ఇంచార్జ్ నీరుకొండ సతీష్**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండల పరిధి లోని ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీల నుండి రాయబారపు రంజిత్ కుటుంబాలతో వారు బిఆర్ఎస్ పార్టీలోకి బూతులెవల్ ఇంచార్జ్ నీరుకొండ సతీష్ ఆధ్వర్యంలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో గ్రామశాఖ కార్యదర్శి కొప్పుల నాగరాజు, యూత్ అధ్యక్షులు నారాపొంగు జానీ,నారాపొంగు కిరణ్, గోళ్లమూడి బద్రి, నాదెండ్ల అశోక్ తదితరుల తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

## - స్టేట్ టీచర్స్ యూనియన్.

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు మరియు బదిలీలు. కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హైకోర్టులు వాదనలు వినిపించాలని స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు మరియు సెకండరీ గ్రేడ్ మరియు తత్స సమాన కేడర్ కు బదిలీలు ఆగిపోవడం శోచనీయమని మరియు ఇప్పటికే బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లుఅసిస్టెంట్లు బదిలీ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పుష్ప అసోసియేట్ అధ్యక్షులు వై కరుణాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా శాఖ నూతన కార్యవర్గ సమావేశాన్నిసమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు చెందిన కోట్ల రూపాయల రిఇంబర్స్ మెంట్. సరెండర్ లీవ్. పిఆర్సి ఏరియా బిల్స్ మరియు అనేక రకాలైన సప్లమెంటరి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే మంజూరు చేయాలని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. రాఘవరావు. కార్యదర్శిదొడ్డావ రప్రసాదరావు. అశోషియేట్ అద్యక్షులు కరామతలీ. రాము అశోక్ నరసింహారావు. నరేందర్ అన్నమ్మ అబ్రహం సత్యనారాయణ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ ):**

మండల ప్రజలు నాగులచవితి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక శుక్ల చవితి సందర్భంగా గార్లఒడ్డు,ఏన్కూర్,టిఎల్ పేట, కేసుపల్లి, బిఆర్ పురం, తిమ్మారావుపేట, రాయమాదారం,జన్నారం,నాచారం, రేపల్లెవాడ, హిమామ్ నగర్, శ్రీరాంగిరి, తదితర గ్రామాల్లో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని ఉన్నటువంటి పుట్ట వద్దకు సాంప్రదాయ ప్రకారం ఉదయాన్నే మహిళలు కుటుంబ సభ్యులతో చేరుకొని పుట్టల దగ్గర పసుపు కుంకుమలు చల్లి పూజలు చేశారు. నాగదేవతను ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు,గుడ్లు పోసి నైవేద్యాలను సమర్పించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, నాగ దేవతను వేడుకున్నారు.

# కరంటు కావాలా కాంగ్రెస్ పాలన కావాలా

## - న్యాయ నిర్ణేతలు మీరే తేల్చుకోండి
## -అడుగడుగునా దీవెనలే, - విజయం నీదేనయా
## - నీరాజనాలు పలుకుతున్న ప్రజలు



**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (17) :**

మండల పరిధిలోని, యర్రబోయినపల్లి, చంద్రుపట్ల, పేరువంచ, కొర్లగూడెం, నారాయణపురం,ముగ్గువెంకటాపురం, తదితర గ్రామాలలో శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన విస్తృత ప్రచారం కొనసాగింది. ప్రతీ గ్రామంలోను ఓటర్లు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ ,బ్యాండ్ మేళాలు, కోలాట, నృత్యాలు, నడుమ ఆయన ఎన్నికల ప్రచారం కొనసాగింది. అనంతరం ఆయన ప్రచారం లో బాగంగా మాట్లాడుతూ, రాబోయేధి బి ఆర్ ఎస్ పార్టీ పాలనేనని, అన్నారు. పనికి మాలిన వారు కొందరు పనికిమాలిన మాటలు మాట్లాడటం శోచనియమని, ఇకనైనా పనికి మాలిన మాటలు మానుకొని బుద్ధిగా ఉండాలని అన్నారు. మేము ఎవరో అన్నట్టు తెలుగుదేశం పార్టీనీ నేను ఒక్కడిని విడలేదని, నేను నియోజకవర్గం అభివృద్ధి గురించి టి డీ పీ పార్టీ నీ విడానని ఆయన తెలిపారు. మేము అధికార బి ఆర్ ఎస్ పార్టీ లో ఉండి ఎవరి మీద కేసులు పెట్టీయడం కానీ మాకు పడని వారి మీద దెబ్బలాటలు ఆడటం నా నైజం కాదని అన్నారు. మండలంలో ఏ గ్రామము వెళ్లిన కూడా ప్రజలు ఎవరికివారు బ్రహ్మరధాలు పడుతున్నారనీ, మళ్ళీ మీరే రావాలి మీరే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మాయమాటలు, పూటకో వేషం లో వచ్చి కొందరు ఓట్లు అడుగుతారని అటువంటి వారి మాయమాటలు నమ్మ వద్దని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాణ స్వీకారం అనంతరం సత్తుపల్లి నియోజక వర్గంలో ఎంత మంది దళితులు వున్నారో అట్టి నా దళిత కుటుంబంలో, కుటుంబానికి చొప్పున పది లక్షల రూపాయలు దళిత బంధు తప్పకుండా ఇచ్చి నేను ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు. అంతేకాకుండా గ్యాస్ సిలెండర్ కేవలం నాలుగు వందల రూపాయలకు అందజేస్తామని, ప్రతీ మహిళకు నెలకు మూడు వేల రూపాయలు చొప్పున వారి,వారి అకౌంట్ లలో వేయడం జరుగుతుందని అన్నారు. ఇధి ఇలా ఉండగా యర్రబోయినపల్లి గ్రామంలో టి డి పి పార్టీ వారు సండ్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అన్నారు. అందులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, మేము ఒక్కప్పుడు నేను, సండ్ర టి డి పి పార్టీ నుండే బి ఆర్ ఎస్ పార్టీ లోకి వచ్చామని అన్నారు. కే సీ ఆర్ పాలన మంచిగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ లోకి రావడం జరిగిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో పొద్దస్తమానం ఊరికే మండలంలో ఉన్న సమస్యల వద్దకు వెళ్లి విద్యుత్తు సకాలంలో ఇవ్వట్లేదని ధర్నాలు చేసిన సందర్భంగా అని నామ మండిపడ్డారు మరి ఇప్పుడు ఉన్న ప్రభుత్వంలో ఏనాడు విద్యుత్తు అంతరాయం కలగలేదని, వారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు యావత్తు భారతదేశంలో ఎక్కడా లేని విధంగా కే సీ ఆర్ చేస్తున్నారని నామా అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే ఎమ్మెల్యేలు సత్తుపల్లి నియోజకవర్గానికి 42నుండి 50 మంది ఉంటారని, అదే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉంటారని, ఆ ఒక్కడే మన సండ్ర వెంకటవీరయ్య అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, యం పీ పీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, ఏయంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు ,రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, జెడ్పీ కో అప్టేట్ సభ్యులు యం డి ఇస్మాయిల్, నామా నాగేశ్వరరావు ప్రధాన అనుచరులు పోలోజు సుధాకరాచారి ,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,సెక్రటర్ కొరకొప్పు ప్రసాద్, కల్లూరు సొసైటీ అధ్యక్షులు డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు , బాలు, అజ్మీరా జమలయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కిరణ్ కుమార్ , మండల సోషల్ మీడియా సహాయ కార్యదర్శి ఏనుగుల అంజి ,పుసులూరి శ్రీనివాసరావు, లేహం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మేకల కృష్ణ, , ఎర్రబోయినపల్లి గ్రామం నుండి గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్,గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు పోట్రు ప్రవీణ్, కిరణ్, గద్దే నరేష్ చంద్రుపట్ల సర్పంచ్ ప్రసాద్, కొర్లగూడెం సర్పంచ్ బై రెడ్డి నరసింహారెడ్డి, పేరువంచ ముగ్గ వెంకటాపురం గ్రామ సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మూర్ధాల పిచ్చిరెడ్డి, మంచాల కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బాలు, రాచమల్ల నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

## -1100 లీటర్ల పానకం, 30 లీటర్ల సారా ధ్వంసం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**



పెనుబల్లి మండలంలో ఎక్సైజ్ శాఖ తనిఖీ లు చేపట్టారు. ఎక్సైజ్ సీఐ వి రాజశేఖర్ రావు ఆదేశాలతో ఎస్సై అల్లూరి సీతారామరాజ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని సూరయ్య బంజర్, కొంద్రుపాడు, కారాయి గూడెం గ్రామాల్లో దాడులు నిర్వహించి 60 180 ఎంయల్ బాటిల్ల మద్యాన్ని,1100 మీటర్ల నాటు సారా కి ఉపయోగించే పానకాన్ని, 30 లీటర్ల నాటు సారాని స్వాధీనం చేసుకొని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. బుధవారం ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో వి ఎం బంజర బస్టాండ్ సమీపంలో ఒక కిలో గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ వెంకటేష్, హెచ్ సి నాగరాజు, హెచ్ సి విల్సన్, హెచ్ సి భాస్కర్, ఈ సి కె విజయ్, ఈసీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



**Format C-2**

**Name of the Constituency : 115-Wyra (ST)**
**Name of the Candidate : Sampath Kumar Tejavath**

| | Criminal Antecedents | |
|---|---|---|
| 1 | a. Name of Offences<br>b. Case numbers<br>c. name of the court<br>d. whether charges are framed not (yes or no)<br>e. date of conviction if any<br>f. details of punishment undergone if any<br>g. any other information required to be given | 1.F.I.R NO, 31/2023 P.S Miyapur,charges not framed,pending<br>2.F.I.R NO, 1166/2023 P.S Miyapur,charges not framed,pending<br>Both cases pending in VII Addi M.M kukatpally |
| 2 | The reasons for selection of candidate. Selection shall be with reference to qualifications,achievements and merits of candidate,and not more Winnability at the polls(not more then 100 words | Compare to other candidates and their history he is found to be sutable and has stated that false cases have been lodged against him |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more then 100 words ) | His image supported by local office bearers of the party supported. |

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతో అన్ని వర్గాలకు మేలు

### -వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి..

### -తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం..పోట్ల మాధవి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్17) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పోట్ల మాధవి అన్నారు.తెలంగాణలో అన్ని నియోజకవర్గాలలో ప్రజలు ఎప్పుడు ఓట్లు వస్తాయా ఎప్పుడు కాంగ్రెస్కు ఓటేయాలా అని ఎదురుచూస్తున్నారని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆమె నొక్కి వక్కాణించారు.సింగరేణి మండల పరిధిలోని కొత్తతండా,డోలమైట్ టౌన్షిప్,చెన్నంగుల గడ్డ,గుంపెల్లగూడెం,పేరుపల్లి జమ్మలపల్లి, మల్లన్నగూడెం రావోజితండా,తులసితండా,బిక్య తండా సూర్యతండ, ఆప్పాయిగూడెం గుట్టకింద కంపు భాగ్యనగర్ తండా హల్యాతండా పోలంపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా గ్రామాలలో ప్రచార కార్యక్రమం,నిర్వహించారు.గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో సాంప్రదాయ నత్యాలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటేసి రాందాస్ నాయకను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని,వైరాను ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తారని, ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయన్నారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కళ్యాణమస్తు పథకం కింద ఆడబిడ్డ వివాహానికి రూ.1,00, 000,ఇందిరమ్మ కానుకగా తులం బంగారం అందజేస్తుందన్నారు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీకే రుణాలు పుట్టిన ప్రతి ఆడ శిశువుకు ఆర్థిక





సాయంతో కూడిన'బంగారు తల్లి' పథకం పునరుద్ధరణమహిళా పారిశ్రామికవేత్తలకు నైపుణ్య శిక్షణకేంద్రాలు ప్రత్యేక నిధి ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.18 ఏళ్లు పైబడిన ప్రతి విద్యార్థినికి స్కూటీ నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్.. రూ.10 లక్షల వడ్డీలేని రుణం మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేయటం జరుగుతుందన్నారు ప్రతి ఏడాది జూన్ 2న జాబ్ క్యాలెండర్, సెప్టెంబరు17లోపు నియామకాల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి కురుస్తుందని తెలిపారు అదేవిధంగా టీఎస్పీఎస్ ప్రక్షాళన యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల భాగం నాగేశ్వరరావు గుగులోతు శ్రీను నాయక్ మజీద్ పాషా వీర ప్రతాప్(టోనీ)గణపారపు లక్ష్మీనారాయణ సపావట్ నాగులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు బానోతు రామ్మూర్తి మండే పూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సల్లంగుండు బిడ్డా పార్ధసారదికి దీవెనలు

### -అవ్వ ప్రేమకు మురిసిన బండి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలు పును కాంక్షిస్తూ గత పది రోజులుగా అలుపెరగని పోరాటం చేస్తున్న రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్ధసారథి రెడ్డి శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో జరిపిన ప్రచారంలో ఓ అపురూప ఘట్టం ఎదురైంది. కోట్లకి అధిపతైనా, తాను ఓ తల్లి చాటు బిడ్డ నేనంటూ నిరూపిం చుకున్నాడు బండి పార్థసారధి రెడ్డి. మండుటె ఎండలో గల్లి,గల్లి తిరుగుతున్న పార్థసారథి రెడ్డిని చూసిన ఓ అవ్వ చలించిపోయింది. ఓ చిటికెతో సపర్యలు చేయించు కునే బండి, తమకోసం శ్వేద బిందువులు చిందిస్తుండడంతో గర్వంగా మురిసిపోయి. మనసారా తన గుండెలకు హత్తుకుని,సల్లంగుండు బిడ్డా నువ్వు పది కాలాలపాటు సల్లంగు%శీ%టేనే మా బిడ్డలు నీతాన సంతోషంగా ఉంటారంటూ, నిండు నూరేళ్లు మా ఆయుష్షు కూడా పోసుకొని సంతోషంగా ఉండాలంటూ దీవించింది. అవ్వ ప్రేమకు బండి మురిసిపోయారు.

# వైరాలో నేడు విద్యుత్ బంద్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా పట్టణములో నేడు శనివారము ఉదయం 8- 00 గం" నుండి మధ్యాహ్నం 12-00 గం" వరకు విద్యుత్ మరామత్తుల దృష్య విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వైరావిద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోరు బాటే సీపీఎం విజయ బాట పారదర్శకత సీపీఎం విధానం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్17)పేదల సమస్యలపై పోరుబాటే సీపీఎం విజయ బాట అని సీపీఎం రాష్ట్ర నాయకులు మూడు శోభన్ అన్నారు.శుక్రవారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో వైరా నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కాంక్షిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు.సీపీఎం గెలుపు అవశ్యకతను వివరిస్తూ, భూక్యా వీరభద్రం పేదల కోసం చేసిన పోరాటాలు,ఎదుర్కొన్న నిర్భంధాలను తెల్పుతూ ప్రచారం సాగించారు. ఈసందర్బంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ పారదర్శకత సీపీఎం విధానమని వైరా నియోజవర్గంలో పేదల ఆకాంక్షకు అనుగుణంగా సంక్షేమం సాగాలంటే సీపీఎంను గెలిపించాలని కోరారు.సీపీఎం గిరిజనుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు సాగిస్తుందన్నారు. పోడుసాగుదారుల అండగా సీపీఎం ఉండి ఫారెస్టు నిర్బాంధాలను ఎదుర్కొని పోడు హక్కులు సాధించుకోగలిగామనే విషయం గుర్తించాలన్నారు. ఐదేండ్లు ప్రజాసమస్యలపు పట్టని నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లను కొనుగోలు చేయటానికి ఎరవేస్తున్నారని, ప్రలోభాలకు లోనుకాకుండి నిఖార్సైన నేత భూక్యా వీరభద్రం గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాణిక్యారం, సింగరేణిలో కార్యకర్తలు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్,మండల కమిటీ సభ్యులు దాసరి మల్లయ్య,నాయకులు తేజావత్ చందర్,కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం,అన్నారపు కృష్ణ, ఎస్కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లోకి

### -పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీకి చెందిన పలు కుటుంబాలు శుక్రవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సండ్ర పార్టీ కండువాలను కప్పి సాదర స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బి.ఆర్.ఎస్ నాయకుడు కోటూరి మానవతారాయ్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వీరపనేని బాబి, చాంద్ పాషా, వల్లభనేని పవన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ గెలుపే లక్ష్యంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విస్తృత ప్రచారం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నగరంలోని 2 వ డివిజన్ పాండురంగాపురం,5 వ డివిజన్ బాలాజీ నగర్ నందు ఖమ్మం నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు లక్ష్యంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు ఖమ్మం నగరంలో నలువైపులా పువ్వాడ అజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి తెలియజేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కి 1 వ నెంబర్ కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ అధ్యక్షులు నర్రా ఎల్లయ్య,హెచ్ ప్రసాద్, మదర్,5 వ డివిజన్ నాయకులు తొట్టి కొమరయ్య, కోలేటి రాధాకృష్ణ,మేకల సుగుణ రావు,పర ఉదయ్, కొడెం తార, 2,5 డివిజన్ల ముఖ్య నాయకులు,బూత్ ఇంచార్జీలు,బూత్ కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా ఎదుగుదలలో మీ సహకారం మరువలేనిది



**-కెసిఆర్ పెద్ద కొడుకుల సంక్షేమ పథకాలు అందిస్తున్నారు**

**-కారు గుర్తుకు ఓటెయ్యండి సండ్రను భారీ మెజారిటీతో గెలిపించండి**

**-రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి**



సత్తుపల్లి సూర్య టౌన్ న్యూస్

తాను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం మీరేనని, మీరు అందించిన సహకారం జీవితంలో మరిచిపోలేనన్నారు రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారధి రెడ్డి. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గెలుపును కాంక్షిస్తూ సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం జరిగిన బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అహంకారం లేని వ్యక్తి సండ్ర వెంకటవీరయ్యని, అటువంటి వ్యక్తికి మరొక అవకాశం కల్పించాలన్నారు. తనకు రాజ్యసభ పదవి అలంకారం ప్రాయంగా ఉండకూడదని , జనాలకు దగ్గరగా ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ నా వంతు సహాయం ఉడతాభక్తిగా చేస్తున్నానన్నారు. చదువు నన్ను ఈ స్థాయికి తీసుకు వచ్చిందని, మీ బిడ్డలను కూడా ఉన్నత చదువులు చదివించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తన కంపెనీలో తప్పకుండా ఉద్యోగాలు అందిస్తానన్నారు. ప్రాణాలకు తెగించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని, కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం మెడలు వంచే దమ్ము ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడికే ఉందన్నారు. మరలా కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మన ఓటు కారు గుర్తుకు వేసి సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బి.ఆర్.ఎస్ నాయకుడు కోటూరి మానవతా రాయ్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వీరపనేని బాబి, గొర్ల సంజీవరెడ్డి, దాసరి ప్రభాకర్ రెడ్డి, రఫీ ,మాధురి మధు, వల్లభనేని పవన్, వెదుళ్ళ నాగు, మరికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు వివరించిన తుమ్మల



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ సెంటర్లోని మసీద్ దగ్గర శుక్రవారపు నమాజ్ అనంతరం ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ముస్లిం సోదరులను కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలో ఒకటైన మైనార్టీ డిక్లరేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్ పట్టణ అధ్యక్షులు జావిద్, చోటే బాబా ముస్తఫా ఖాదర్ బాబా పాషా సలీం మియా భాయ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ నూర్ భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ షేక్ రహీం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.



తెలంగాణ నూర్ భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన ఎస్ కె రహీం ఎన్నికయ్యారు. ఖమ్మంలోని సంఘం ఆఫీసు నందు శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాషా, రహీం సేవలు గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బాషా గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనకిచ్చిన ఈ బాధ్యతను వినమ్రతతో శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని, అలాగే నూరు భాషా సంఘం అభివృద్ధికి తన శాశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రహీం పాషా, ప్రధాన కార్యదర్శి సిద్దు పాషా, నగర అధ్యక్షుడు రసూల్, జిల్లా సీనియర్ నాయకులు సైదులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సభినాభి, మొగిలి సాబ్, రమణగుట్ట కాసిం, జిల్లా సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన కాంగ్రెస్ ప్రచార జోరు

**-మీ ఇంటి ఆడబిడ్డను దీవించండి**

**-సేవకురాలిగా సేవ చేస్తా! రోడ్ షోలో రాగమయి**





తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మట్టా రాగమయి శుక్రవారం మండల పరిధిలోని గొల్లగూడెం,పినపాక, కేశవపురం,వెంకటాపురం, కుర్నవల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు మంగళ హారతులతో, కోలాట బృందాలతో,మేళ తాలాలతో, బానిసంచా పేల్చేతూ,పూల వర్షం కురిపిస్తూ ప్రచార రోడ్ షో ను హోరెత్తించారు. మండల పరిధిలోని కుర్నవల్లి, కేశవపురం గ్రామాలలో భారీ జన సమూహంతో ర్యాలీ నిర్వహించి,కాంగ్రెస్ వర్గాల్లో జోష్ను నింపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా రాగమయి మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డనై మీ గుమ్మం ముందుకు వచ్చా..మీ అమూల్యమైన ఓటు ముద్రను హస్తం గుర్తుకు వేసి దీవించండి. అవినీతి,అక్రమాలు,కక్షలు,కార్పన్యాలు,నియంత పోకడలేని పాలనతో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను అని ఆమె అన్నారు.మోసకారి మాటలతో అరచేతిలో వైకుంఠం చూపించే దొరల పాలన కావాలో,సకలజనులకు సంక్షేమం అందించే కాంగ్రెస్ ప్రజా పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఉచిత విద్య, రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆమె అన్నారు.అంతేకాకుండా ప్రతిపల్లెలో పేదవాడికి ఇల్లు కట్టించింది,ఎస్సీ సబ్ ప్లాన్ తో పాటు,ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆమె గుర్తు చేశారు. బంగారు తెలంగాణ చేస్తాదని కెసిఆర్ ని నమ్మి రాష్ట్రం కెసిఆర్ చేతిలో పెడితే దళితున్ని సీఎం చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయడమే కాకుండా, కాళేశ్వరం తో లక్షల కోట్లు కాజేచేశారని,ఇంటికో ఉద్యోగం ఇస్తానని,ప్రశ్న పత్రాల లీకులతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాటాటమే కాకుండా, రైతు రుణమాఫీ చేస్తానని,బీసీ బంధు పేరుతో బీసీలను మోసం చేశాదని ఆమె అన్నారు.కెసిఆర్ చేసిన మోసాలు చెప్పాలంటే 24 గంటల సమయం సరిపోదు అని ఆమె అన్నారు.అందుకే సబండ వర్గాలను సంరక్షించే కాంగ్రెస్ స్కీములు కావాలో.. లేక కెసిఆర్ స్కాములు కావాలో ప్రజలే నిర్ణయించుకుని తమ విలువైన ఓటు ముద్రను హస్తం గుర్తుపై వేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



ఏనుకూరు సూర్య మేజర్ న్యూస్):

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నాడు సాయంత్రం కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కలిసి గ్రామాల్లో కవాత్ నిర్వహించారు. బి ఎన్ తండ, బద్రు తండా, గార్ల ఒడ్డు,గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేరాల నివారణకు, అందరూ శాంతి యుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాల కవాతు నిర్వహిస్తున్నట్లుగా ఎస్సై బాదావత్ రవి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కామేపల్లి మండలంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

- దబ్బు బలంతో ప్రజా బలాన్ని అడ్డుకోలేరు
- కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి బ్రహ్మరధం పట్టిన కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

అధికార బీ ఆర్ ఎస్ పార్టీ, సీఎం కెసిఆర్ ధనదాహంతో ఓటర్లను కొనుగోలు చేయాలని చూస్తే ప్రజా బలంతోనే బుద్ధి చెబుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కామేపల్లి మండల పరిధిలోని ఊట్కూర్ గ్రామంలో ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపును కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కు విచ్చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య కు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం డబ్బుతో ఓటర్ల ను మభ్యపెట్టాలని చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కి ప్రజా బలం ఉందని, కాంగ్రెస్ పార్టీ గెలుపుని అడ్డుకొనే సత్తా బీ ఆర్ ఎస్ కు లేదన్నారు. సీఎం కెసిఆర్ డబ్బు అహకారం తో మాట్లాడుతున్నామని, ఓటు అనే ఆయుధం తో బుద్ధి చూబుతామని, రాష్ట్రం లో 73-79 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని, సీఎం కెసిఆర్ కు నాలుగు రెట్లు బదులిస్తామన్నాను. జిల్లా లో పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటామని, అడ్డుకొనే సత్తా బీ ఆర్ ఎస్ కు లేదన్నారు. కామేపల్లి రాంరెడ్డి అడ్డా అని, కాంగ్రెస్ పార్టీ కంచుకోటని, బీ ఆర్ ఎస్ అభ్యర్థి ని బొందపెట్టడం ఖాయన్నారు. కాంగ్రెస్ పార్టీ వీడిన జెడ్పిటిసి డబ్బు దాహం తో పార్టీ మారరాని, ఎన్ని పార్టీ లు మారరో చరిత్ర తెలుసుకోవాలని, సిగ్గు లేకుండా పార్టీ మారడం తమకే లాభామన్నారు. తన పంచాయతీ నుండే ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం కాంగ్రెస్ పార్టీ కి శుభపరిమాణమన్నారు. కోరం కనకయ్య కు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బ్రహ్మరాధం పట్టారు.

భారీగా చేరికలు..... పొంగులేటి సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ ని వీడి కామేపల్లి మండలం నుంచి సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాజీ ఎంపీపీ మాలోత్ సరీరాం నాయక్, గోవింద్రాల ఎంపీటీసీ లకావత్ సునీత, మాజీ ఎంపీటీసీ దొడ్డిగొర్ల సుందరం, కొత్తలింగాల బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తుమ్మపల్లి వీరయ్య ఆధ్వర్యంలో 500 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ మువ్వా విజయ్ బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆర్. గోపిరెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్, జర్పుల లక్ష్మణ్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,నాయక్, ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాధరెడ్డి, ఏపూరి హేమమాలిని, సర్పంచ్ లు కె. సులోచన, ఎల్. సునీత, కె. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందాళ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన

## -పాలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి కుమార్తె స్వప్న రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాళ ని మరోసారి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.పాలేరులో ఉపేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు చూశారని,నాన్నకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకి వేసి కందాళ ను గెలిపించాలని కోరారు.కెసిఆర్ వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంకెల శ్యామల, పిన్నె బోయిన కోటేశ్వరావు, విద్యల వీరబాబు,మస్తాన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నంబూరు శాంత, సత్యనారాయణ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,జెడ్పి వై చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అనగాని నరసింహారావు, సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, మండల రైతు కన్వీనర్ శాఖమూరి సతీష్,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పెనుబల్లిలో వాడ వాడలా ఎన్నికల ప్రచారం

## -నిర్వహించిన కోటగిరి సుధాకర్ బాబు - సర్పంచ్ తాగు నాయక్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పెనుబల్లి మండల కేంద్రములో బిఆర్ఎస్ మండల నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, సర్పంచ్ తేజవత్ తావు నాయక్ ఆధ్వర్యంలో పెనుబల్లి యువ కార్యకర్తలతో కలిసి పెనుబల్లి బీసీ కాలనీ, పాతబస్తీ, ఎస్సీ కాలనీ, నాయక్ కాలనీ లలో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపే లక్ష్యంగా బీసీ ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ... కరపత్రాలు పంపిణీ చేశారు. పెనుబల్లి గ్రామానికి ఎమ్మెల్యే సండ్ర చేసిన అభివృద్ధిని, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామంలో వివరిస్తూ అభివృద్ధి సంక్షేమం ప్రచార హస్తాలుగా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే సండ్రను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పానెం నాగేశ్వరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్, తెళ్లురి నాగేశ్వరరావు, వార్డు నెంబర్లు నల్లబోతుల కుమారి, వనమాల వరలక్ష్మి, మల్లెల సతీష్, పొట్లపల్లి ప్రసాద్, బండి వెంకటేశ్వరరావు, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, చీపి వెంకటేశ్వర్లు, మారిన్ని రాంబాబు, ఉబ్బేన కోటేశ్వరరావు, ఉబ్బేన కోటి, బెజవాడ కోటి స్వామి బిఆర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో మల్లు నందిని విక్రమార్క, మల్లు విక్రమాదిత్య

## -అధైర్యపడవద్దు కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది.





**ముదిగొండ మండలం సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం పరిధిలో బాణాపురం గ్రామాలలో మల్లు భట్టి విక్రమార్క, మల్లు విక్ర మాదిత్య, అమ్మ ఫౌండే షన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, ఇంటి ంటి ప్రచారం నిర్వ హిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి మల్లు భట్టి విక్ర మార్కను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని, మధిర ను మరింత అభివృద్ధి చేసి చూపి స్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఎవరు ఆదార్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత బాబు మృతికి ఎంపీ నామ నివాళి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శుక్రవారం మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ బాబు బౌతిక కాయాన్ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి సందర్శించి,సంతాపం తెలిపి, నివాలర్పించి, విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీ వీ, డిస్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులుగా మేకల గోపి







**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (17) :**

మండల పరిధిలోని పాయాపూరు గ్రామానికి చెందిన మేకల గోపి నీ టీవి, డిస్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అనంతరం గోపి మీడియాతో మాట్లాడుతూ, మండలంలో పలు ఎలక్ట్రానిక్స్ వస్తువులను అన్ని వేళలా రిపేరు చేసి లబ్ధి దారులకు ఎటువంటి ఇబ్బందిని తలెత్తకుండా చూస్తామని గోపి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల గోపి, ఉపాధ్యక్షులు వంగూరి రాజు, కార్యదర్శి కావేటి రాధాకృష్ణ తోటి మెకానిక్ లు పాల్గొన్నారు.

## కోనాయిగూడెంలో పొంగులేటి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

**-రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం**

**-కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం ఖాయం**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల పరిధిలోని కోనాయిగూడెంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గ్రామంలో ప్రవేశించగానే గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.అనంతరం గడపడ గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారెంటీ కార్డులు అమలుపరుస్తుందని వెల్లడించారు.ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగిలేటి శ్రీను అన్న హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,ఎంపీటీసీ రేగూరి వాసవి,గ్రామ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపూసల సీతారాములు,రేగూరి హనుమంతరావు,వజ్జా శ్రీనివాసరావు,పాకనాటి కన్నా రెడ్డి,జంగం లక్ష్మీనారాయణ,కొచ్చర్ల శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కందాళ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన

**-పాలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి కుమార్తె స్వప్న రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాళ ని మరోసారి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకెసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.పాలేరులో ఉపేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు చూశారని,నాన్నకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకి వేసి కందాళ ను గెలిపించాలని కోరారు.కెసిఆర్ వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంకెల శ్యామల, పిన్నె బోయిన కోటేశ్వరావు, విద్యల వీరబాబు,మస్తాన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నంబూరు శాంత, సత్యనారాయణ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,జెడ్పి వై చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అనగాని నరసింహారావు, సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, మండల రైతు కన్వీనర్ శాఖమూరి సతీష్,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నోటు ఇస్తాం.. ఓటు వేస్తాం..!

**-సండ్ర కే మా ఓటు టిడిపి శ్రేణులు**

**-సండ్ర కోసం ప్రచారం చేయటం గర్వంగా ఉంది సంభాని**









**కల్లూరు నవంబర్ 17(సూర్య న్యూస్):**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ సత్తుపల్లి శాసనసభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం యర్రబోయిన పల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, బిఆర్ఎస్ యువ నాయకులు పోట్రూ ప్రవీణ్ ఆధ్వర్యంలో కోలాటాలతో పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా రామాలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నట్టు తెలియజేశారు.సండ్రన్న వెంటే మేమంతా- టిడిపి శ్రేణులుతెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్న తర్వాత, రాష్ట్రంలో టిడిపి నాయకులు, నేతల్లో కొంత కలవరం ఏర్పడినప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం లో గత మూడు సార్లుగా టిడిపి పార్టీ నుండి గెలిచిన సండ్ర వెంకటవీరయ్యకు మా మద్దతు ఉంటుందని యర్రబోయినపల్లి టిడిపి యువసేన యువకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు.

**సండ్ర లాంటి నాయకుడు కోసం పనిచేయటం గర్వంగా ఉంది మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్**

సత్తుపల్లి నియోజకవర్గంలో రెండుసార్లు ప్రత్యర్థిగా పోటీచేసి మూడోసారి కూటమిలో మద్దతు తెలపడం జరిగిందని అన్నారు .15 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో సండ్రను, ఆయన పనితీరును గమనించానని నమ్ముకున్న ప్రజలకు సేవ చేయడమే ఆయన లక్ష్యమని, అటువంటి నాయకుడికి ప్రచారం చేయటం గర్వంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేయటంతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నా సీనియారిటీని గౌరవించి సగౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారని, అందుకే బిఆర్ఎస్ లో చేరానని అన్నారు.

**నోటు ఇస్తాం ఓటు వేస్తాం అంటున్న దళిత మహిళలు**

యర్రబోయినపల్లిలో పర్యటిస్తున్న సండ్ర వెంకట వీరయ్యకు దళితవాడలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 15 సంవత్సరాలు సత్తుపల్లి కి సుపరిపాలన అందించిన వెంకట వీరయ్య మళ్లీ గెలవాలని అన్నారు.సుమారు వందమంది మహిళలు మా నోటు తోనే మీ ప్రచార రథం ముందుకు సాగాలని మా ఓటు నీకే మా నోటు నీకే అంటూ ముక్తకంఠంతో అన్నారు.ప్రచారంలో భాగంగా ప్రజాదారణ చూసి సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ మళ్లీ గెలిపిస్తే మీ కుటుంబంలో సభ్యుడిగా, సామాన్య కార్యకర్త లాగా మీకు సేవ చేస్తానని, కొంతమంది పార్టీ మారారని నాపై చేస్తున్న దుష్ప్రచారం ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి లేకపోవడంతోనే నియోజకవర్గ అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ లో చేరానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసమే పని చేశానని, అధికార పార్టీలోకి వచ్చాక అభివృద్ధి రెట్టింపు చేశానని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు రామారావు, స్థానిక నాయకులు పుసులూరి శ్రీనివాసరావు,పోట్రు కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్మినేని నరసింహారావు, ఏఎంసి డైరెక్టర్ కొంగల లేహం, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు, టిడిపి నాయకులు గద్దె నరేష్, జెట్టి మురళి, జెట్టి సతీష్,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

